# శైలూ నీ స్టయిలు

విజయలక్ష్మీ మురళీధర్

"ఒరేయ్ శేఖర్ లేస్తున్నావా లేదా?" షేవింగ్ చేసుకుంటూ స్నేహితుడిని లేపుతున్నాడు సత్య వీర వెంకట సూర్యనారాయణ.

ఢిల్లీలోని ఆ ఐ.ఐ.టి. హాస్టల్లోని ఆ రూములో ఆ కుర్రాళ్ళిద్దరూ కలిసి వుంటున్నారు. ఇద్దరూ ఆంధ్రదేశం నించి వచ్చిన వారవడం వల్ల అతి తొందరలో మంచి స్నేహితులయిపోయారు.

హడావిడి పడిపోతున్న మన సూర్యనారాయణ ఈ సారి శేఖర్ ముఖం మీది ముసుగు లాగేసాడు. మనిషిని లేపి కూర్చోబెట్టాడు.

"ఏరా పెళ్ళిచూపుల కోసం అంత తొందర పడిపోతున్నావు. ఎలాగూ ఈ రోజు లీవ్ పెట్టేశాంగా, ఆ అమ్మాయి ఎక్కడికీ పారిపోదు. తీరిగ్గా తయారయి వెళ్ళొచ్చు లేరా సత్తిగా," ఆవలిస్తూనే అన్నాడు శేఖర్.

"నేనా తొందర పడేది. అసలే ఓ పక్క వళ్ళు మండి పోతుంటేను." చివ్వున లేచాడు.

సత్య వీర వెంకట సూర్యనారాయణకి పెళ్ళిచూపులు.

పెళ్ళి చూపులంటే ఏ కుర్రాడికి సరదాగా వుండదూ! కానీ నారాయణ వాలకం చూస్తే అలా కనిపించటం లేదు.

అతనలా చిటపట లాడటానికి కారణమూ లేకపోలేదు.

పదిహేను రోజుల క్రితమే అతని తండ్రి దగ్గిరనించి ఓ వుత్తరం వచ్చింది. తన చిన్ననాటి స్నేహితుడు రావ్‌గోపాల్ అమెరికాలో వున్నాడనీ, వారమ్మాయి శైలజ ఢిల్లీలోనే వాళ్ళ చుట్టాలింట్లో వుంటోందనీ, ఫలానా ఫైవ్‌స్టార్ హోటల్లో రిసెప్షనిస్ట్‌గా పని చేస్తోందని, తనకి బాగా కావల్సినదీ, నచ్చినదీ సంబంధమనీ, తప్పకుండా ఎలాగోలాగ ఆ అమ్మాయిని కలిసి అభిప్రాయం వెంటనే తెలియపరచ వలసిందనీ, వెంటనే వ్రాస్తే ముహూర్తాలు కూడా పెట్టిస్తాననీ వ్రాశాడు తండ్రి.

ఆ వుత్తరంలోని అన్ని విషయాలూ బావున్నాయి కానీ, ఆ అమ్మాయి హోటల్‌లో పనిచేయడం, అదీ రిసెప్షనిస్ట్‌గా అన్న విషయమే మన హీరోగారికి అంతగా రుచించ లేదు. సాంప్రదాయమైన కుటుంబంలో పుట్టి అలాటి ఉద్యోగాలు చేయడమా?

ఆ వుత్తరాన్ని కేర్ చేయనూ లేదు. ఆ అమ్మాయిని వెళ్ళి అంతకంటే చూడలేదు.

కానీ మళ్ళీ నాలుగురోజుల క్రితం తండ్రి వుత్తరం వచ్చింది. ఈ సారి కాస్త సీరియస్‌గా వ్రాశాడాయన. తనకి జవాబు యస్ లేక నో రూపంలో వెంటనే కావాలని నొక్కి పెట్టి వ్రాశాడు.

"ఛీ ఛీ మా నాన్నకే బుద్ధి లేనట్లుంది. హోటల్‌లో పని చేసే అమ్మాయిని కోడలిగా చేసుకుంటా నంటాడే. ఇంత కంటే మంచి సంబంధమే దొరకలేదా! ఉడుక్కున్నాడు.

నిజానికి నారాయణ తండ్రి బుర్రి నారాయణ కంటే మోడరన్. ఉద్యోగ రీత్యా ఆయన ఎన్నో వూళ్ళు తిరిగి, ఆయా స్థలాల మోడర్నిటీని బాగా వంటబట్టించుకుని లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు.

నారాయణ ఎంత వాళ్ళ నాన్నకి స్వయాన కొడుకయినా ఆయన బుద్ధులని పుణికి పుచ్చుకోలేదు. ఎంత పెద్ద చదువులు చదివినా, ఎంత తన స్వంత వూరు రాజమండ్రి వదిలి రాజధానికి తరలి వచ్చినా రాజమండ్రి బుద్ధులు మటుకు మారలేదు.

చిన్నప్పుడు వాళ్ళ అమ్మమ్మ చెప్పిన పురాణాలూ, అందులోని పతివ్రతల కథలూ బాగా నచ్చేవి నారాయణకి.

ఎప్పుడు చూసినా పతియే దైవం, పతి సేవయే మోక్షం అంటూ పతి మాటని జవదాటని పతివ్రతల కథలే ఎక్కువ చెప్పేది ఆవిడ అదేమిటో.

అలాటి కథలు బాగా వంటబట్టిన నారాయణ జ్ఞానం తెలిసినప్పటి నించీ పెళ్ళాం అంటే అమ్మమ్మ చెప్పినట్లు

**నారాయణ అంతేసేపూ ఆమె నుదుటిని చూస్తూ కూర్చున్నాడు. ఆమె నుదుట బొట్టు లేదు. పెళ్ళికి ముందు పంజాబీ అమ్మాయిలు బొట్టు పెట్టుకోరు. నిజమే కానీ ఈ తెలుగు పిల్లకేం రోగం!**

ఓ లక్ష్మీదేవిని ఊహించుకునేవాడు. ఆ లక్ష్మీదేవమ్మ 'ముత్యమంతా పసుపు ముంగిట్లో ఛాయ' అంటూ తమ ఆవరణంతా ఛెంగు ఛెంగుమని గెంతుతూ ముగ్గులు పెట్టేస్తున్నట్లు కలలు కనేవాడు.

మరిప్పుడు ఆ లక్ష్మీదేవి ఓ హోటల్లో అదీ రిసెప్షన్‌లో నిల్చుని వచ్చే పోయే వాళ్ళని పలకరిస్తోంది పోయి చూడు అని తండ్రి చెబితే కుత కుత లాడి పోడూ!

నారాయణ అలా నాలుగురోజుల్నించి గింజుకు పోవడం చూశాడు శేఖర్. స్నేహితుడు అలా బాధ పడిపోతుంటే చూడలేక పోయాడు. అందుకే ఓ ఉచిత సలహా పారేశాడు.

"ఎలాగూ ఉద్యోగం చేసే అమ్మాయి నీకిష్టం లేదు. కాబట్టి మీ నాన్న బెడద తప్పించుకోడానికి, ఆ అమ్మాయిని చూసాను. ఏ మాత్రం నచ్చలేదు. అని ఓ ముక్క రాసేస్తే పోలా!"

"అమ్మబాబోయ్ అబద్ధమా!" నారాయణలోని శ్రీరామచంద్రుడు పలికాడు.

"పోనీ ఓ సారి చూసొచ్చేస్తే ఏ గొడవా వుండదు. ఆ తరువాత నిర్మొహమాటంగా నచ్చలేదని రాసేయచ్చు."

అదీ పాయింటే అనుకుని శేఖర్‌ని సాయం రమ్మన్నాడు.

ఆ రోజు బయల్దేరడానికి ముహూర్తం పెట్టుకున్నారు. ఢిల్లీ ఓ చోటునించి ఇంకో చోటుకి వెళ్ళడమంటే మరో వూరికి ప్రయాణం చేసినట్లే.

"ఛీ ఛీ వెధవ సంత వెధవ సంత, హోటల్లో పనిచేసే అమ్మాయిట చూడాలిట" నూట ఒకటోసారి తిట్టుకున్నాడు. నారాయణరావు అప్పటికే.

విసిగి పోయిన శేఖర్, "ఒరేయ్ సత్తిగా ఇందాకట్నించీ చూస్తున్నాను హోటల్లో పనిచేసే అమ్మాయంటే ఏమిటిరా నీ ఉద్దేశ్యం? ఏదో కారాకిళ్ళీ షాపు దగ్గిర నిల్చుని వెకిలి వేషాలేస్తూ, కన్ను కొడ్తూ ప్రతిఒక్కణ్ణీ ఆకర్షించే అమ్మాయిలా ఊహించు కుంటున్నావా? అసలేనాడైనా ఫైవ్‌స్టార్ హోటల్ ముఖం చూశావ్రా? అసలు నేను నీతో ఎందుకు వస్తున్నానో తెలుసా! నువ్వు కొట్టే సుత్తిని వింటూ కూర్చోడానికి కాదు. కనీసం ఆ హోటల్లో కాఫీ అయినా తాగుదామని."

"కాఫీయా, వందరూపాయలు ఖర్చవుతుందిట తెలుసా!" ఆవదం ముఖం పెట్టాడు నారాయణ.

"సాయం రమ్మన్నావు, వస్తున్నా, ఏదో గేట్ దగ్గర తచ్చాడి వచ్చేయడానికి కాదు."

"సరేనడు" ఉడుక్కుంటూ కదిలాడు నారాయణ.

బస్సుల్లోనూ, స్కూటర్లలోనూ అష్టకష్టాలూ పడి ఇరవయి మైళ్ళ అవతల వున్న సిద్ధార్థ హోటల్‌ని చేరుకున్నారు మొత్తానికి.




తలుపులు తోసుకుని లోపలికెళ్ళగానే చల్లటి ఏ.సి. గాలి వచ్చి వంటికి తగిలింది. అలిసిపోయిన వారికి హాయినిచ్చింది.

అది దేవేంద్ర భవనంలా వుంది. మెత్తటి కుషన్ తివాసీలు, వాటికి మేచింగ్ కలర్లలో అక్కడక్కడా ఖరీదైన సోఫాసెట్లు. నున్నగా మెరిసిపోతున్న గోడలకి అద్దాలు. స్నేహితులిద్దరూ అలాగే నిల్చుండిపోయారు చాలా సేపు.

మెల్లగా రిసెప్షన్ అని వ్రాసివున్న చోటుకి నడిచారిద్దరు.

"యస్, కేన్ ఐ హెల్ప్ యూ?" ఓ తియ్యటి కంఠం విని అటు తిరిగారు.

"వియ్ వుడ్ లైక్ టు మీట్ మిస్ శైలజ"

"ఐ యాం శైలజ" మీరెవరు అన్నట్లు ఆశ్చర్యంతో ముఖం పెట్టిందా అమ్మాయి.

ఇద్దరూ నోళ్ళు వెళ్ళబెట్టేశారు.

నిజానికి శైలజని చూడగానే ఎవరో పంజాబీ అమ్మాయనుకున్నారు. చూడ్డానికి హిందీ నటీమణులు రతీనా టీనానా అనుకున్నారు. ఢిల్లీలో అమ్మాయిలు అసలే అందంగా వుంటారు. మేకప్ వేసుకుని దేవకన్యల్లానే వుంటారు.

శైలజని చూస్తే పదహారణాల ఆంధ్ర పడుచని మాత్రం ఎవరూ అనుకోరు. సిల్క్ పంజాబీ డ్రస్సు వేసుకుని వుంది. పొడుగ్గానే వున్న జుట్టుని లూజుగా వదిలేసుకుంది. సిల్క్‌లాగా వున్న ఆ జుట్టు ముఖం మీదికి వాలుతూంటే సుతారంగా వెనక్కి తోసుకుంటోంది.

కాస్సేపు ఆ అమ్మాయిని నోళ్ళు వెళ్ళబెట్టి చూడ్డం మానేసి తమ పరిచయం చేసుకున్నారు.

''ఓ షీరా, చాలా రోజుల క్రితం మాడాడీ వ్రాశారు. వెరీ గ్లాడ్ టు మీట్ యు.'' చాలా సంతోష పడిపోయింది. ఆమె నారాయణని కలిసి నందుకు.

''జస్ట్ ఎ మినిట్'' అని చెప్పి ''జిమ్మీ'' అంటూ ఓ జులపాల జుట్టువాడిని పిలిచింది.

''ఎస్ డియర్''. అంటూ దగ్గర కొచ్చాడు.

తన కోసం స్నేహితులు వచ్చారని, తనపని ఓ అరగంట 'సేపు' చూసుకోమని రిక్వష్టు చేసింది.

నారాయణ మాత్రం ఆ జులపాల జుట్టు వాడిని కొరకొరా చూశాడు.

డియర్ ట డియర్, పరాయి ఆడపిల్లని పట్టుకుని ఆ పలకరింపు లేమిటి? పైగా వాడలా అంటుంటే తప్పుపట్టక పోగా చిర్నవ్వులు చిందిస్తున్న శైలజ మీద అంత మంచి అభిప్రాయం కలగలేదు నారాయణకి.

''రండి రెస్టారెంటు సెక్షన్‌లో కూర్చుందాం.'' ఆమె వయ్యారంగా, మెత్తగా నడుస్తూ దారితీస్తుంటే వెనకాలే వీళ్ళిద్దరూ వెళ్ళారు.

కూర్చున్నారు, హంస తూలికా తల్పమా అన్నట్లున్నాయి ఆ సోఫాలు.

''స్నాక్స్ ఏమి తీసుకుంటారు?'' తన హాండ్‌బ్యాగ్ పక్కన పెడుతూ అడిగింది.

ఇద్దరూ మొహమొహాలు చూసుకున్నారు.

''అబ్బే మేమేం తీసుకోం. ఉయ్ ఆర్ ఫుల్. పొద్దున్న టిఫిన్ బాగా మెక్కివచ్చాం'' నీళ్ళు నమిలారిద్దరు.

''అదేమిటి మా హోటల్‌లో చాలా ఫేమస్ అయిన అయిటమ్స్ మీరు టేస్ట్ చేయాల్సిందే. ఉండండి నేను ఆర్డర్ చేస్తాను.'' వెంటనే బేరర్‌ని పిలిచి ఆర్డర్ చేసేసింది.

నారాయణ చెయ్యి ఓసారి జేబులోని పర్సు బరువు చూసుకుంది.

ఆ అమ్మాయి తెప్పించిన అయిటమ్స్ పేర్లు మళ్ళీ చెప్పకుందామన్నా నోరు తిరగలేదు. రుచిగా మాత్రం వున్నాయి.

తింటున్నంత సేపూ ఆమె ఏదో ఒకటి వక వకా మాట్లాడుతూనే వుంది. వాళ్ళ నాన్న లిద్దరూ చిన్నప్పుడు ఎంత కలిసి మెలిసి వుండే వారో తలచుకుంది. నవల్సు గురించి, సినిమాల గురించి ఇంకా చాలా వా లా విషయాల మీద మాట్లాడింది.

నారాయణ స్థానే ఇంకెవరయినా వుండి వుంటే, ఆ అమ్మాయి మాటలకి ముగ్ధులయి ఆమెనే చూస్తుండి పోయేవారే. ఆమె కదులుతున్నప్పుడల్లా ఆమెనించి వచ్చే ఫారెన్ సెంటు వాసనకి మత్తెక్కినట్లుయే వారే. ఆమె నవ్వుతూంటే సన్నటి పెదాల వెనుకనించి ముత్యాల వరసలా మెరుస్తున్న పలువరసని చూపు కదప కుండా చూసేవారేమో!

అలాటి లక్షణా లేవీ మన హీరో నారాయణగారిలో కనిపించక పోవడంతో తికమక పడ్డాడు శేఖర్.

నారాయణ అంతసేపూ ఆమె నుదుటిని చూస్తూ కూర్చున్నాడు. ఆమె నుదుట బొట్టులేదు. పెళ్ళికి ముందు పంజాబీ అమ్మాయిలు బొట్టు పెట్టుకోరు. నిజమే. కానీ ఈ తెలుగు పిల్లకేం రోగం! ఎంత ఉత్తరాన వుంటే మటుకు తెలుగు సాంప్రదాయాన్ని మరిచిపోవడమే! ఇలా సాగుతున్నాయి ఆలోచనలు నారాయణవి.

అంత వరకూ మౌనంగా వుండిపోయిన శేఖర్‌కి విసుకొచ్చింది.

''ఇదుగో సత్తిగా, నువ్వు వచ్చింది పెళ్ళి చూపులకి, ఏవైనా అడిగేవుంటే ఇప్పుడే అడిగెయ్. మళ్ళీ రూమ్ కెళ్ళాక వెధవ సణుగుళ్ళు సణిగావంటే మటుకు వూరుకునేది లేదు. నన్ను అడ్డులెమ్మంటే అవతలికి పోతాను,''

లేవబోయిన శేఖర్‌ని నొక్కి పెట్టాడు.

గొంతు సవరించుకుని, ''ఆ శైలజా, మీరు ఏ బ్యాంకు జాబో, టీ చింగో, లేక ఆడవారికి సూట్ అయే ఇంకే ఉద్యోగమో ఎన్నుకోక హోటల్‌లో ఎందుకు చేరారు?'' ఇంటర్‌వ్యూలో అధికారులు వేసే ప్రశ్నలాగా అడిగాడు.

ఆమె కిలకిలా నవ్వింది.

''చూడండి, బతికి నన్నాళ్ళూ హాయిగా, సరదాగా గడిపేయాలి. నేను ఉద్యోగం చేస్తున్నది సరదాకి, అటువంటప్పుడు ఫైళ్ళ మధ్యలో బాధ్యతల్ని నెత్తినేసుకుని అష్ట కష్టాలూ పడిపోయే టీడియస్ జాబ్ చేయవలసిన అవసరం నాకేముంది.

ఇదెంత గ్లామరస్ జాబో తెలుసా! మా హోటల్‌కి వచ్చే వాళ్ళందరూ పెద్ద పెద్ద వాళ్ళు. అప్పుడప్పుడు వాళ్ళు బ్యూటిఫుల్ గిఫ్ట్స్ కూడా ఇస్తుంటారు తెలుసా!'' ఏదో కడుపు నొప్పి వున్న వాడిలా మొహం పెట్టిన నారాయణని గమనించకుండానే చెప్పకు పోతోందా అమ్మాయి.

''అవును మీ ఫ్యూచర్ ప్లాన్స్ ఏమిటి? ఫారెన్ వెళ్ళే ఆలోచనలు ఏమయినా వున్నాయా?'' అంటూ ఇంకా టెక్నాలజీకి సంబంధించిన ప్రశ్నలు కూడా ఎన్నో వేసింది నారాయణ వళ్ళు మండిపోయేట్లు.

'ఇవి పెళ్ళి చూపులా? నన్నే ఎదురు ప్రశ్నలు వేస్తోంది' లోలోపలే ఉడుక్కున్నాడు.

'ఛీ ఛీ ఖర్మ ఇదంతా ఆ మహానుభావుడి మూలానే' వాళ్ళ నాన్నని ఛెడా మడా ఓ సారి కసిరేసుకున్నాడు మనసులో. లేక పోతే సాంప్రదాయమైన పద్ధతిలో పెళ్ళి చూపులేర్పాటు చేయకుండా ఏమిటిది?


తను ఎప్పుడో అప్పుడు పెళ్ళి చేసుకుంటాడన్న సంగతి తెలుసు. అమ్మాయిలని చూడటానికి వెళ్ళినప్పుడు తను ఎంత ఠీవిగా పెళ్ళికూతురింటికి వెళ్ళి కాలుమీద కాలు వేసుకు కూర్చుంటాడో, జడగంటలతో పొడుగాటి జడగల ఓ అందమైన అమ్మాయి తనంతటి మొగాణ్ణి సూటిగా చూసే ధైర్యం లేక భూమిలోకి తలవంచేసుకుంటూ తనడిగే ప్రశ్నలకి సిగ్గు పడిపోతూ, వినిపించీ వినిపించనట్లు జవాబులు చెబుతుందని ఊహించేసుకున్నాడు.

కానీ తన జీవితంలోని మొదటి పెళ్ళి చూపులతంతు ఇలా జరుగుతూండటం ససేమీరా నచ్చలేదు నారాయణకి.

''అవునూ, ఈ సండే గోల్చాలో శంకరాభరణం సినిమా వుందట. మీరు కూడా వస్తే టికెట్స్ బుక్ చేయిస్తాను'' జవాబు కోసం ఎదురు చూస్తూ అడిగింది శైలజ.

''నో నో మాకు టయిమ్ వుండక పోవచ్చు'' నసిగాడు.

ఇంతలో బిల్ వచ్చింది.




ఎవరు!

''పని మనిషి అంటే ఎవరు!'' అడిగాడు బుల్లి.

''పని చేసి మనీ తీసుకునే ఆడమనిషి'' అన్నాడు బుజ్జి.

—జి.రామకృష్ణ (తుని)

రహస్యం



వీరిద్దరినీ వారించింది. తనకి కన్సెషన్ రేట్‌లో బిల్ వస్తుందని — వారు తన గెస్ట్‌లు కాబట్టి తనే పే చేయాలని పట్టుబట్టి పే చేసింది.

అలా ముగిసింది నారాయణ పెళ్ళిచూపుల తంతు.

*    *    *

రూమ్‌కెళ్ళి తీరిగ్గా కూర్చున్నాక అడిగాడు శేఖర్ ఏమిటి ఆ అమ్మాయి గురించి నీ అభిప్రాయం అని.

నిజానికి శైలజ అందగత్తె, దాన్ని కాదనే ధైర్యం ఎవరూ చేయరు.

"ఏరా శేఖర్ ఆ అమ్మాయి స్టయిల్ చూస్తే అసలు తెలుగమ్మాయిలా వుందంటావా?" అర్ధరాత్రి లేచి తీరిగ్గా అడిగాడు. నారాయణ.

తన నిద్ర పాడుచేసి నందుకు చికాగ్గా మొఖం పెట్టాడు శేఖర్.

"అసలలా పరాయి మగాళ్ళతో ఏ మాత్రం బిడియం లేకుండా మాట్లాడ్డం ఏమిట్రా?"

ఏ జవాబూ చెప్పకుండా ముసుగుతన్ని గుర్రుపెట్టి నిద్రపోయాడు శేఖర్.

పొద్దున్న లేస్తూనే. "ఆ ఏదో అడిగావ్ రాత్రి. నేను కొన్ని ప్రశ్నలేస్తాను: జవాబులు చెబుతావ్?"

ఆ అమ్మాయి అందమైనది అవునా కాదా?

అవునన్నట్లు తలవూపాడు.

"ఆ అమ్మాయిలో వున్న చెడు లక్షణాల గురించి చెప్పావు. సరే నువ్వు ఆ అమ్మాయికి నచ్చావన్న గ్యారంటీ ఏమిటి?"

గుర్రుగా చూశాడు నారాయణ.

"అహహ అలా చూడకు. నువ్వు చదివింది పెద్ద చదువు — కానీ వేసుకున్నవి ఆకు చెప్పులు —"

"నా పక్కనే నువ్వున్నావుగా జీన్‌ప్యాంటూ, నార్త్‌స్టార్ షూస్ వేసుకుని " నారాయణలో ఉక్రోషం.

"అది కాదిక్కడ పాయింటు. చూడరా ఓ ఆడపిల్ల వేషధారణని బట్టి, చేసే ఉద్యోగాన్ని బట్టీ ఆ అమ్మాయి కేరెక్టర్‌ని అంచనా వేయడం చాలా తప్పు. ఆ అమ్మాయి మనసుని పసిగట్టే నైపుణ్యం సంపాదించాలిరా! అయినా ఈ రోజుల్లో ఇంకా తలుపు చాటున నక్కి నక్కి వుండే అమ్మాయిలు కాదు మనకి కావల్సింది. చక్కగా సోషియల్‌గా వుండి, చలాకీగా వుండేవారే ఎప్పటికయినా తగుదురు. నాకెందుకో నీ వాలకం చూస్తే ఆ అమ్మాయి నచ్చినట్లుంది కానీ సిల్లీ విషయాలకి ప్రాముఖ్యతనిచ్చి తల బద్దలు కొట్టుకుంటున్నావు. పోనీ ఓపని చెయ్యి. మనం కూడా శంకరాభరణం సినిమాకి వెడదాం రేపు. ఆ అమ్మాయిని ఈ సారి సరిగ్గా పరిశీలించి చూడు. నీ అభిప్రాయం మారచ్చు. అనవసరంగా తొందర పడకు."

ఆ అయిడియా బానే వున్నట్లనిపించింది.

*    *    *

ఇంకా సినిమా మొదలవలేదు.

కారిడార్‌లో నిల్చున్నారిద్దరూ.

ఇంతలో మెయిన్ గేటు దగ్గిర ఓ మోటార్ సైకిల్ ఆగింది.

వెనక సీట్లోంచి దిగుతున్న జీన్‌ప్యాంట్ వైపు మళ్ళాయి వీరి చూపులు.

అంతే నారాయణ ముఖం ముడుచుకు పోయింది.

జీన్‌ప్యాంట్ పైన లూజ్. పింక్ షర్ట్, పోనీటేల్ — తో ప్రత్యక్షమయింది మరెవరో కాదు — శైలజ.

వీరిని చూసి వీరివైపుకి వచ్చింది. మా కజిన్ అంటూ తనతో వచ్చిన కుర్రాడిని పరిచయం చేసింది.

నారాయణ మౌనంగానే వుండిపోయాడు. శంకరాభరణం వంటి సినిమాకి జీన్ ప్యాంట్ వేసుకు వచ్చిన అమ్మాయిని తన భార్యగా చేసుకోవడం కలలో మాట అని ఫ్రెండుకి చెప్పేశాడు.

చెప్పడమే కాకుండా వెంటనే తండ్రికి వుత్తరం వ్రాసి పడేశాడు. తనకి కావల్సింది సంసార పక్షమయిన ఆంధ్రా పిల్ల అనీ, ఇంకెప్పుడూ అలాటి పనికిమాలిన సంబంధాలు చూడద్దనీ.

*    *    *

ఏవో నాలుగు సంబంధాలున్నాయి. వెంటనే రమ్మని కబురు రావడంతో, ఓ పదిరోజులు ట్రిప్పు వేశాడు ఆంధ్రదేశానికి నారాయణ.

మరి అదేమిటో, చూసినవి పట్టుచీరలూ, వాలు జడలే, అయినా ఏ సంబంధాలూ నచ్చక నిరాశతో తిరిగి వచ్చేసాడు ఢిల్లీకి నారాయణ.

రూమ్‌కి చేరుకున్న నారాయణ శేఖర్ ఎక్కడికెళ్ళాడో ననుకున్నాడు.

తలుపు చప్పుడుతో పాటూ లోపలి కడుగెట్టిన శేఖర్‌ని శైలజనీ చూసి ఆశ్చర్యపోయాడు.

వాళ్ళ చేతుల్లో వున్న కవర్లు అనుమానం కలిగించేలా వున్నాయి.

నారాయణ పేరు వ్రాసి వున్న కవరు నందించారు.

శైలజకి శేఖర్‌కీ ఇంకో పదిరోజుల్లో తిరుపతి కొండమీద పెళ్ళి.

నారాయణలో చలనం లేదు.

ఈ సారి శైలజ స్టయిలు వేరేగా వుంది. పొడుగ్గా జడవేసుకుంది. బొట్టు పెట్టుకుంది. పట్టుచీర కట్టుకునుంది.

ఇంకా లోకల్ కార్డులు చాలా ఇవ్వాలి. నువ్వు అలిసి పోయావు లేక పోతే నిన్నూ లాక్కెళ్ళేవాళ్ళం పిలుపు లకి అంటూ హడావిడిగా వెళ్ళిపోయారు.

చెట్టా పట్టాలేసుకు వెడుతున్న వారిని నోరువెళ్ళబెట్టుకు చూస్తుండి పోయాడు. మన సత్య వీర వెంకట సూర్యనారాయణ. *

చేతికి నిండు
మనసుకు విందు
ఆంధ్రభూమి
సచిత్ర మాసపత్రిక

సకుటుంబంగా చదువుకోడానికి
చక్కని కాలక్షేపానికి
ఆంధ్రభూమి సచిత్ర మాసపత్రిక

కథలు, ఫీచర్లు అన్నీ సరికొత్త ఆకర్షణలే

పేజీలు 260
వెల 4 రూపాయలు

ఆంధ్రభూమి సచిత్ర మాసపత్రిక
36, సరోజినీదేవి రోడ్
సికింద్రాబాద్-500003

ఆంధ్రభూమి
సచిత్ర మాస పత్రిక